గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్. సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ .ఎ. శంకర్ నారాయణ

సివిల్ మిసిలేనియస్ అప్పీల్ సంఖ్య : 261/2015

తీర్పు: (గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

సీనియర్ సివిల్ జడ్జి, వనపర్తి వారు, హెచ్. ఎమ్. ఓ. పి. సంఖ్య. 111/2012 లో తేదీ 24-09-2013 నాడు జారీ చేసిన ఉత్తర్వు, డిక్రీ వలన వ్యధ చెంది, హిందూ వివాహ చట్టము, 1955 లోని విభాగము 28 క్రింద, ఈ సివిల్ మిసిలేనియస్ అప్పీలు ను దాఖలు చేసిరి.

**2.** అప్పీలుదారుని భర్త మరియు దీనిలో ప్రతివాది, హిందూ వివాహ చట్టము లోని సెక్షన్ 9 క్రింద హెచ్. ఎమ్. ఓ. పి. సంఖ్య. 111/2012 ను దాఖలు చేసి, దాంపత్య హక్కులను యధాస్థితిలో ఉంచాలని కోరెను. ప్రతివాది కోరిన ఉపశమనాన్ని వ్యతిరేకిస్తూ, అప్పీలుదారు తన ప్రతి ప్రమాణ పత్రములో దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతివాది వేసిన ముఖ్య ప్రమాణ పత్రమును సవాలు చేయలేదన్న ఒకే కారణముతో హెచ్. ఎమ్. ఓ. పి. ని ఆమోదించిరి. ప్రతి ప్రమాణ పత్రమును ప్రతివాది దాఖలు చేయుట ద్వారా కోరిన ఉపశమనమును అప్పీలుదారు వ్యతిరేకించినప్పుడు, క్రింది కోర్టు వారు అట్టి విషయమును పరిశీలించబద్దులై వున్నారు. కానీ, అప్పీలుదారు దాఖలు చేసిన ప్రతి ప్రమాణ పత్రమును పరిశీలించకుండా, ప్రతివాది దాఖలు చేసిన హెచ్. ఎమ్. ఓ. పి. లో, వివాదాస్పద ఉత్తర్వును అనుమతిస్తూ జారీ చేసిరి.

**3.** ఇట్టి విషయము దృష్ట్యా, క్రింది కోర్టు వారు ఈ కేసు తిరిగి పరిశీలించుటకు తగినదని, ఈ కోర్టువారి పరిశీలనాత్మక అభిప్రాయము.

**4.** అందువలన, వివాదాస్పద ఉత్తర్వు కొట్టివేయబడెను. మరియు చట్టరీత్యా తాజా పరిష్కారము కొరకు ఈ కేసును దిగువ కోర్టు కు త్రిప్పిపంపడమైనది. మరియు సముచిత ఉత్తర్వులను, వీలైనంత త్వరగా, లేక ఈ ఉత్తర్వు యొక్క ప్రతి అందిన తేదీ నుండి 4 నెలలలోపు జారీ చేయవలెను.

**5.** పైన చెప్పిన ఆదేశముల తో సివిల్ మిసిలేనియస్ అప్పీలు ఆమోదించబడేను. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

ఈ అప్పీలుకి సంబంధించిన ఇతరత్రా పిటిషన్లు, పెండింగ్ లో వుంటే, అవి కూడా పరిష్కరించబడేను.

ఆర్. సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

శంకర్ నారాయణ, న్యాయమూర్తి

30 జూలై,2015

గమనిక:

ఈ ఉత్తర్వు యొక్క కాపీని సంబంధిత కోర్టుకు సమర్పించండి.